# శాంతిశక్తి ...... 21-2-83

విశ్వపరివర్తనకు మరియు విశ్వకళ్యాణానికి నిమిత్తంగా చేసే కళ్యాణకారి శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా నలువైపుల పిల్లల దగ్గరికి చక్రం తిరిగేటందుకు వెళ్ళారు. చక్రం తిరుగుతూ బాప్‌దాదా ఈరోజు శక్తిసేన మరియు పాండవసేన ఎంతవరకు శక్తిశాలి శస్త్రధారిగా, ఎవరెడీగా అయ్యారు అనేది చూస్తున్నారు. సమయం యొక్క నిరీక్షణలో ఉండేవారా లేక స్వయం సదా సంపన్నంగా ఉండేటువంటి తయారీ చేసుకునేవారా! ఈరోజు బాప్‌దాదా సేనాపతి రూపంలో సేనను చూసేటందుకు వెళ్ళారు. విశేష విషయమేమిటంటే సైన్స్ శక్తిపై శాంతి శక్తి విజయీ అయ్యింది. శాంతిశక్తిని సంఘటిత రూపంలో మరియు వ్యక్తిగతంగా ఎంత వరకు పొందారు అనేది చూస్తున్నారు. శాంతిశక్తి యొక్క ప్రత్యక్షఫలంగా స్వపరివర్తన, వాయుమండల పరివర్తన, వృత్తి పరివర్తన, సంస్కారాల పరివర్తన ఎంత వరకు చేసుకుంటున్నారు మరియు చేసుకున్నారు! ఈరోజు సేనలో ప్రతి సైనికుడి యొక్క శాంతిశక్తి యొక్క ప్రయోగశాలను పరిశీలించారు. ఎంత వరకు ప్రయోగిస్తున్నారు! అని.

స్మృతిలో ఉండటం, వర్ణన చేయటం ఇది కూడా అవసరమే కానీ వర్తమాన సమయానుసారం ఆత్మలందరు ప్రత్యక్షఫలం చూడాలనుకుంటున్నారు. ప్రత్యక్షఫలం అంటే ప్రత్యక్షఉదాహరణ చూడాలనుకుంటున్నారు. తనువుపై శాంతిశక్తి యొక్క ప్రయోగం చేస్తున్నారు అలాగే మనస్సుపై, కర్మపై, సంబంధ, సంప్రదింపుల్లోకి రావటం ద్వారా సంబంధ, సంప్రదింపుల్లో ఏమి ప్రయోగం జరుగుతుంది, ఎంత శాతం ప్రయోగం జరుగుతుంది అనేది విశ్వాత్మలు కూడా చూడాలనుకుంటున్నారు. ప్రతి బ్రాహ్మణాత్మ స్వయంలో ప్రత్యక్షఫల రూపంలో సదా విశేషమైన అనుభవం చేసుకోవాలనుకుంటున్నారు. ఫలితంలో శాంతిశక్తికి ఎంత గొప్పతనం ఉందో అంత విధిపూర్వకంగా ప్రయోగంలోకి తీసుకురావటంలో ఇప్పుడు తక్కువగా ఉన్నారు. కోరిక చాలా ఉంది, జ్ఞానం కూడా ఉంది, ప్రయోగం చేస్తూ ముందుకు వెళ్ళండి. శాంతిశక్తి యొక్క ప్రాప్తి యొక్క లోతుని అనుభవం చేసుకుంటూ స్వయం పట్ల, ఇతరుల పట్ల కార్యంలో ఉపయోగించటంలో ఇప్పుడు విశేషధ్యాస పెట్టుకోండి. ఈ విశేషాత్మ ద్వారా లేక ఈ విశేషాత్మల ద్వారా శాంతి కిరణాలు వస్తున్నాయి అని విశ్వాత్మలకు మరియు సంబంధ, సంప్రదింపుల్లోకి వచ్చిన ఆత్మలకు అనుభవం అవ్వాలి. నడుస్తూ, తిరుగుతూ ప్రతి ఒక్కరు "శాంతి యజ్ఞకుండంగా" అనుభవమవ్వాలి. నలువైపుల అశాంతి ఆత్మలు శాంతి కిరణాల ఆధారంగా శాంతికుండానికి ఆకర్షితం అయ్యి రావాలి. ఎలా అయితే దాహంతో ఉన్నవారు నీటికి ఆకర్షితం అయ్యి స్వతహాగానే వస్తారు అలాగే శాంతిఅవతార ఆత్మలకు ఆకర్షితం అయ్యి రావాలి. ఈ శాంతిశక్తిని ఇప్పుడింకా ఎక్కువగా ప్రయోగించండి. శాంతిశక్తి వైర్‌లెస్ కంటే వేగమైనది ఏ ఆత్మ దగ్గరికైనా చేరుకుంటుంది. సైన్స్‌శక్తి పరివర్తన కూడా చేస్తుంది, వృద్ధి కూడా చేస్తుంది, వినాశనం కూడా చేస్తుంది, రచన కూడా చేస్తుంది, హాహాకారాలను కూడా వ్యాపింపచేస్తుంది మరియు విశ్రాంతి కూడా ఇస్తుంది. కానీ శాంతిశక్తి యొక్క విశేషయంత్రం – "శుభసంకల్పం". ఈ సంకల్పయంత్రం ద్వారా ఏది కావాలంటే అది సిద్ధి స్వరూపంలో చూడగలరు. మొదట స్వయం పట్ల ప్రయోగించి చూడండి. తనువు యొక్క వ్యాధిపై ప్రయోగించి చూడండి, శాంతిశక్తి ద్వారా కర్మబంధన యొక్క రూపం

Created by Universal Document Converter

మధురసంబంధ రూపంలోకి మారిపోతుంది. బంధన అనేది సదా కఠినంగా ఉంటుంది, సంబంధం మధురంగా ఉంటుంది. శాంతిశక్తి ద్వారా కర్మభోగం అనగా కర్మ యొక్క కఠినబంధన నీటిపై రేఖలా అనుభవం అవుతుంది. కర్మభోగాన్ని అనుభవిస్తున్నవారిలా ఉండరు, ఖాతా అనుభవిస్తున్నాను అన్నట్లుగా ఉండరు. కర్మలఖాతా యొక్క దృశ్యాలను సాక్షి దృష్టితో చూస్తూ ఉంటుంది. తనువుతో పాటు మనస్సు యొక్క బలహీనత ఇలా డబల్‌రోగిగా అయిపోతే కఠినభోగం రూపంలో కనిపిస్తుంది. శాంతిశక్తి ఆత్మలు అతీతంగా, బాబాకి ప్రియంగా ఉన్న కారణంగా డబల్‌శక్తి అనుభవం అవ్వటం ద్వారా కర్మభోగం యొక్క శక్తిపై ఈ డబల్‌శక్తి విజయం పొందుతుంది. రోగం ఎంత పెద్దదైనా కానీ దు:ఖం లేదా బాధను అనుభవం చేసుకోరు. దీనినే మీరు వేరే మాటలో శూలం వంటి పరిస్థితి ముల్లులా అవుతుంది అంటారు. అటువంటి సమయంలో ప్రయోగించి చూడండి. కొంతమంది పిల్లలు ప్రయోగిస్తున్నారు. ఈవిధంగా తనువుపై, మనస్సుపై, సంస్కారాలపై అనుభవం చేసుకుంటూ ముందుకు వెళ్ళండి. దీనిని పరిశోధించండి. దీనిలో ఒకరికొకరు చూసుకోకండి. వీరు ఏం చేస్తున్నారు, వీరు ఎక్కడ చేసారు, పాతవారు చేస్తున్నారా లేక చేయటంలేదా, పెద్దవారు చేయటంలేదు, చిన్నవారు చేస్తున్నారు ఇలా చూడకండి. ఈ అనుభవంలో మొదట నేను ముందుకు వెళ్ళాలి అనుకోండి ఎందుకంటే ఇది మన ఆంతరంగిక పురుషార్ధం యొక్క విషయం. ఎప్పుడైతే వ్యక్తిగత రూపంలో ఈ ప్రయోగంలో నిమగ్నమౌతారో వృద్ధిని పొందుతారు అప్పుడు ఒక్కొక్కరి శాంతిశక్తి సంఘటిత రూపంగా విశ్వంలో ప్రభావం వడుతుంది. ఇప్పుడు మొదటి అడుగు విశ్వశాంతి యొక్క కాన్‌ఫ్రెన్స్ యొక్క ఆహ్వానం ఇచ్చారు కానీ ఎప్పుడైతే సంఘటిత రూపంలో శాంతిపుంజం ప్రత్యక్షం అవుతుందో అప్పుడు ఓ శక్తి, శాంతి అవతారాలు ఈ అశాంతి స్థానానికి వచ్చి శాంతి ఇవ్వండి అని మిమ్మల్ని ఆహ్వానిస్తారు. ఇప్పుడు సేవలో కూడా ఎక్కడైనా అశాంతి యొక్క మృత్యువులు వస్తే వచ్చి మాకు శాంతి ఇవ్వండి అని మిమ్మల్ని పిలుస్తున్నారు కదా! మరియు బ్రహ్మాకుమారీలే శాంతినివ్వగలరు అని నెమ్మదినెమ్మదిగా ప్రసిద్ధమవుతుంది. ప్రతి అశాంతి కార్యంలో మీకు ఆహ్వానం వస్తుంది. ఎలా అయితే అనారోగ్య సమయంలో వైద్యుడు తప్ప మరెవ్వరు జ్ఞాపకం రారు అదేవిధంగా అశాంతి విషయాలలో శాంతి అవతారాలైన మీరు తప్ప మరెవ్వరు కనిపించరు. ఇప్పుడు శక్తిసేన, పాండవసేన విశేషంగా శాంతిశక్తిని ప్రయోగం చేయండి. ప్రయోగం చేసి చూపించండి. శాంతిశక్తి కేంద్రాన్ని ప్రత్యక్షం చేయండి. ఏమి చేయాలో అర్ధమైందా!

ఈరోజుల్లో డబల్‌విదేశీ పిల్లల నిమిత్తంగా అందరి పిల్లలకు ఖజానా లభిస్తుంది. ఎక్కడ నుండి ఏ పిల్లలు వచ్చినా అందరి సంలగ్నత చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. బాప్‌దాదా ఐదు ఖండాల యొక్క రకరకాల దేశాల నుండి వచ్చిన పిల్లలను చూస్తున్నారు. అందరు అద్భుతం చేసారు. అందరు ఏదైతే లక్ష్యం పెట్టుకున్నారో దాని ప్రకారం అందరు ప్రత్యక్ష పురుషార్ధం యొక్క రూపం కూడా చూపించారు. విదేశం నుండి మొత్తం ఎంతమంది వి.ఐ.పిలు వచ్చారు? (75 మంది) మరియు భారతదేశం నుండి ఎంతమంది వచ్చారు? (100 మంది) భారతదేశంలో పేపర్ వారి యొక్క విశేషత మంచిగా ఉంది. మరియు విదేశం నుండి కూడా 75 మంది వచ్చారంటే తక్కువ కాదు. చాలా మంది వచ్చారు. ఇంకో సంవత్సరంలో ఇంకా చాలా మంది వస్తారు. ఇప్పుడు వచ్చేటువంటి ద్వారం అయితే తెరుచుకుంది కదా! మొదట విదేశంలో టీచర్స్ వి.ఐ.పిలను తీసుకురావటం చాలా కష్టం అనేవారు. అలా ఎవరు కనిపించడం లేదు అనేవారు.

Created by Universal Document Converter

ఇప్పుడైతే కనిపిస్తున్నారు కదా! విఘ్నాలైతే వస్తాయి, బ్రాహ్మణుల యొక్క కార్యంలో విఘ్నాలు రాకపోతే సంలగ్నత కూడా ఉండదు. విఘ్నాలు లేకపోతే సోమరిగా అయిపోతారు. అందువలనే డ్రామానుసారం సంలగ్నత పెంచడానికే విఘ్నాలు వస్తాయి. ఇప్పుడు ఒక్కొక్కరి ద్వారా మాట విని అనేకులలో ఉత్సాహం వస్తుంది.

పిల్లలు మంచి అద్భుతం చేసారు. సేవలో ఋజువు మంచిగా చూపించారు. సేవ యొక్క అవకాశం ఇవ్వడానికి నిమిత్తంగా అయ్యారు కదా! ఒకరి ద్వారా సహజంగా అనేకుల వరకు ధ్వని చేరుకుంది కదా! అమెరికా వారు చాలా మంచి శ్రమ చేసారు. ధైర్యం మంచిగా పెట్టుకున్నారు. ఎక్కువ ధ్వని వ్యాపింపచేసే నిమిత్త ఆత్మను విదేశీయులే తీసుకువచ్చారు కదా! భారతవాసీ పిల్లలు కూడా చాలా మంచిగా శ్రమ చేసారు. ఆ శ్రమకు ఫలంగా మంచి సంఖ్య వచ్చారు. ఇప్పుడు భారతదేశం యొక్క విశేషాత్మలు కూడా వస్తారు. మంచిది.

విదేశం నుండి వచ్చిన పిల్లలందరికీ మరియు నలువైపుల ఉన్న భారతవాసీ పిల్లలకు, అందరు ఒకే విశేష శుద్ధసంకల్పంలో ఉన్నారు - విశ్వం యొక్క కోనకోనలో బాబా ప్రత్యక్షత యొక్క జెండా ఎగరవేయాలి అని - ఇలా శుభసంకల్పం తీసుకునే ఆత్మలకు, విశ్వపరివర్తకులు, విశ్వకళ్యాణకారులకు, సర్వశ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మనోహరమైన పిల్లలతో మనోభిరాముడైన బాబా యొక్క కలయిక ....... 24-2-83

సదా పిల్లలందరి యొక్క విశేషతను చూసేటటువంటి, దయ మరియు ప్రేమ సాగరుడైన శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశేషంగా సదా ఉత్సాహ ఉల్లాసాలలో ఉండే పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. రాత్రి, పగలు కలయిక జరుపుకోవాలి అనే సంకల్పమే ఉంటుంది. ఆకారరూపంలో కలయిక జరుపుకుంటున్నప్పటికీ సదా సాకారరూపం ద్వారా కలయిక జరుపుకునే శుభ ఆశ ఉంటుంది. ఈరోజు మమ్మల్ని కలుసుకోవాలి అని రోజులు లెక్కపెట్టుకుంటున్నారు. ప్రతి పిల్లవాని యొక్క ఈ సంకల్పం బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటుంది మరియు బాప్‌దాదా తిరిగి బదులు ఇవ్వడానికి ప్రతి పిల్లవాడిని స్మృతి చేస్తూ ఉంటారు. అందువలనే ఈ రోజు మురళి చెప్పడానికి రాలేదు, కలుసుకోవాలనే సంకల్పం పూర్తి చేయడానికి వచ్చాను. కొంతమంది పిల్లలు మమ్మల్ని మాటల ద్వారా కలుసుకోలేదు అని మనస్సులోనే మధురాతిమధురమైన నిందలు కూడా వేస్తున్నారు. బాప్‌దాదా అయితే ప్రతి పిల్లవాడిని మనస్సు నిండుగా అయ్యే విధంగా కలుసుకుంటున్నారు. కానీ సమయం మరియు మాధ్యమాన్ని కూడా చూడవలసి వస్తుంది. ఆకారి రూపం ద్వారా ఒకే సమయంలో ఎంతమందిని, ఎంత సమయం కావాలంటే అంత సమయం మరియు అంతమందిని కలుసుకోవచ్చు. దీని కొరకు టర్న్ రావలసిన అవసరం లేదు. కానీ ఎప్పుడైతే సాకారసృష్టిలో సాకార తనువు ద్వారా కలయిక జరపుకోవాలో అప్పుడు సాకార ప్రపంచాన్ని మరియు సాకార శరీరం యొక్క లెక్కను చూడవలసి ఉంటుంది. ఫలానా గ్రూప్ ఫలానా రోజు కలుసుకుంటుంది

Created by Universal Document Converter